పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ

పత్రికా ప్రకటన **తేది.29-10-2021.**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న రౌడీషీటర్ వడియార్ గణేష్ @ ఒడియాల గణేష్‌ను నగర బహిష్కరణకు ఆదేశాలు ఇచ్చిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న విజయవాడ, న్యూ ఆర్.ఆర్. పేటకు చెందిన వడియార్ గణేష్ @ ఒడియాల గణేష్(26)ను ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నగరం నుండి బహిష్కరిస్తున్నట్లుగా ది.29.10.21వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ అయిన వడియార్ గణేష్ @ ఒడియాల గణేష్(26) ఇతనిపై విజయవాడ నగరంలోని పటమట పోలీస్ స్టేషన్‌లో-1, కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో-2, మాచవరం పోలీస్ స్టేషన్‌లో-2, గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో-2, అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో-11, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో-6, మరియు సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో-1, మొత్తం-25 కేసులలో వివిధ తరహా నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం తన నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన, శాంతి భద్రతల సమస్యలు కలుగజేసే అవకాశం ఉన్నందున 6 నెలల పాటు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించడం జరిగింది.

విజయవాడ నగరంలో ఉన్న రౌడీషీటర్లపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొని కేసులు నమోదైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు సంఘంలో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి రౌడీషీట్లు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించడమైనది.

--××--